**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 11 డిసెంబర్, 2023.**

**శ్రీయుత చైర్మన్ గారికి,**
**ఎ.పి.ఈ.ఆర్.సి,**
**హైదరాబాద్.**

**అయ్యా!**

రానున్న ఆర్థిక సంవత్సరానికి ఏఆర్‌ఆర్‌లను అలాగే ఐదు సంవత్సరాలకు సంబంధించిన మల్టీ ఇయర్ టారిఫ్ ప్రపోజల్సును ఎ.పి.ఈ.ఆర్.సి దినపత్రికల్లో ప్రచురించి వాటిపై పబ్లిక్ హియరింగు తేదీలు నిర్ణయించింది. పబ్లిక్ హియరింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేస్తామని ప్రకటించారు.

పబ్లిక్ హియరింగ్‌ను కరోనా సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఇప్పుడు సంపూర్ణంగా సాధారణ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రతి డిస్కం ప్రధాన కార్యాలయంలోనూ అలాగే అక్కడి ప్రధాన నగరంలోనూ అంటే రాష్ట్రంలో ఆరు చోట్ల భౌతికంగా ఒక్కో రోజు చొప్పున నిర్వహించాలని ఎ.పి.ఈ.ఆర్.సి.ని కోరుతున్నాను. లేదా కనీసం పాతపద్ధతిలో డిస్కాం ప్రధాన కేంద్రాలలో నిర్వహించాలి.

మల్టీ ఇయర్ టారీఫ్ 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి 2028- 29 వరకు ప్రతిపాదించారు. నిజానికి ఎంవైటికి స్థూలంగా లోబడి ప్రతి ఏటా ఏ ఆర్ ఆర్ సమర్పించాలి. కానీ ఈ సంవత్సరం ఏకకాలంలో రెండింటినీ చర్చించడం సబబు కాదు. కాబట్టి తొలుత ఎంవైటీపై పబ్లిక్ హియరింగ్ నిర్వహించి తదనంతరం ఏఆర్‌ఆర్‌పై పబ్లిక్ హియరింగ్ ను నిర్వహించడం అవసరం. ఆ రీత్యా పబ్లిక్ హియరింగ్ తేదీలను విడదీసి రీ షెడ్యూల్ చేయాలని కోరుతున్నారు.

పై అంశాలను పరిశీలించి సానుకూల నిర్ణయాలు చేయగలరని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి